మల్కాజిగిరిలో ఎగిరేది గులాబీజెండా



ప్రచారంలో చిన్నారిని ఎత్తుకున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి



అల్వాల్‌లో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి



వెంకటాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సబిత కిషోర్



గౌతంనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి డివిజన్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో శంభీపూర్ రాజు, మర్రి

అల్వాల్/గౌతంనగర్: మల్కాజిగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపు ఖాయమని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం అల్వాల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని గెలించాలని కోరారు.

వెంకటాపురంలో..

వెంకటాపురం డివిజన్ పరిధిలోని కమలాయ కాలనీ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ సబిత కిషోర్ మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా బుధవారం ప్రచారం నిర్వహించారు. మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

గౌతంనగర్..

మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

కార్మికులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

మల్కాజిగిరి: అసంఘటిత రంగ కార్మికులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సరికొండ నర్సింహారెడ్డి గార్డెన్స్‌లో టూవీలర్స్ సర్వీస్ మెకానిక్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకొచ్చిందన్నారు. వారికి అండగా ఎప్పుడూ ఉంటుందన్నారు. ఇటీవలనే ఆటో డ్రైవర్లకు ఉపయోగపడే పథకాన్ని ప్రకటించారన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మురుగేష్, నాయకులు కన్నారావు, జగదీష్‌గౌడ్, వెంకన్న, ఖలీల్, పరశురామిరెడ్డి, వీరేశం యాదవ్, గంగాధ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



టూవీలర్స్ మెకానిక్ అసోషియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి

ఇంటింటికీ కరప్రత్రం చేరాలి

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రతి ఇంటికీ కరపత్రంలా చేరాలని ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. మల్కాజిగిరి డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం కట్టుబడిన కేసీఆర్ మ్యానిఫెస్టోలో మరిన్ని పథకాలను అందుబాటులోకి తీసుకొని వచ్చారని వాటిని ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నేతలతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరు



బోడుప్పల్ ప్రచార యాత్రలో వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 15వ డివిజన్‌లో నిర్వహించిన పాదయాత్రలో ఆయన పాల్గొని ప్రచారం నిర్వహించారు. వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటీలు వివరిస్తున్నామని, ప్రతి ఒక్కరి నుంచి స్పందన లభిస్తుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, 15వ డివిజన్ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ, నాయకులు పడతం లోకేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేద్దాం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న నేతలు

బోడుప్పల్: మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం కృషి చేద్దామని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ 20వ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అవినీతి, అక్రమాలు తప్ప అభివృద్ధి జరగదన్నారు. సహకార బ్యాంక్ డైరెక్టర్ జడిగె రమేష్‌యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అందరి చూపు.. హస్తం వైపే..



మేడిపల్లి: మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని పీర్జాదిగూడ 1వ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ మహ్మద్ మజార్ అన్నారు. కాంగ్రెస్ మేడ్చల్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు మద్దతుగా బుధవారం 1వ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. మేడ్చల్‌లో తోటకూర వజ్రేష్‌యాదవ్‌కు ప్రజలు అభిమానంతో ఓటు వేస్తారన్నారు. నాయకులు బర్ల నాగరాజు, మొగులయ్య, దినేష్, సీపీఐ నాయకులు రచ్చ కిషన్, లక్ష్మి, ప్రమీళ, జ్యోతి, రమేష్, మాధవి, ఏఐఎస్ఎఫ్ నాయకులు పుట్ట లక్ష్మణ్ పాల్గొన్నారు.

కస్టోడియన్ ల్యాండ్ కబ్జాకు యత్నం..

కాప్రా: కాప్రా మండలంలోని కస్టోడియన్ భూమి ఆక్రమణను రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. సర్వే నంబర్‌లోని 141, 151, 153లో గల సుమారు 20 ఎకరాల కస్టోడియన్ భూములను కొందరు వ్యక్తులు ఆక్రమణకు యత్నిస్తున్నారు. రాత్రివేళ చదును చేస్తూ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఆయా సర్వే నంబర్లలో గల సుమారు 70 ఎకరాల కస్టోడియన్ స్థల వ్యవహారం కోర్టు పరిధిలో ఉంది. ఎన్నికల విధుల్లో అధికారులు బిజీ ఉండగా కొందరు ఈ భూములపై కన్నేశారు. ఈ విషయంపై కాప్రా మండల తాహసీల్దార్ ఎండీ మతిన్ స్పందిస్తూ ఆక్రమణకు యత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంపై సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించినట్లు తెలిపారు.

ప్రజల మద్దతు కమలం గుర్తుకే..

మల్లాపూర్: ఉప్పల్ పది డివిజన్ల ప్రజలంతా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారని ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. మల్లాపూర్ డివిజన్‌లో బుధవారం కేఎల్‌రెడ్డినగర్, భవానీనగర్, బాబానగర్, సూర్యనగర్, మల్లికార్జున్‌నగర్, న్యూభవానీనగర్, ఓల్డ్ మల్లాపూర్‌లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కమలం పువ్వు గుర్తుకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రభాకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షమ కార్యక్రమాలు అమలు చేస్తూ అందరి మనస్సులను గెలిచిందన్నారు. రాష్ట్రంలో కూడా ప్రజలు బీజేపీకి ఓటేస్తే దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానానికి తీసుకెళ్తుందన్నారు. బీజేపీకి ఈసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ నియోజకవర్గం ఎంబీసీ చైర్మన్ సంగిశెట్టి రవీంద్రర్‌సాగర్, డివిజన్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, సతీష్‌గౌడ్ శ్రీకాంత్ రెడ్డి, యాదగిరి, రాములు నాయక్, వెంకటేష్, పవన్, నర్సింహ, రాంచందర్, తిరుపతిరెడ్డి, యేగేష్, మాధవి, సుజాత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాదయాత్ర

బీజేపీలో చేరిక ..

మల్లాపూర్ ఎస్వీనగర్‌కు చెందిన రాజ్‌కుమార్ బీజేపీలో చేరారు. రాజ్‌కుమార్‌కు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఉప్పల్‌ను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా

రామంతాపూర్: హబ్సిగూడ డివిజన్ పరిధిలోని గంగా యమునా సరస్వతి అపార్టుమెంట్స్‌లలో బుధవారం ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్‌తో కలిసి ప్రతి ఫ్లాట్‌కు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారని, ఎన్నికలు లేనప్పుడు ప్రజలను పట్టించుకోరని అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేతివృత్తులు, కులవృత్తులు, బడుగు బలహీన వర్గాలకు అనుక్షణం వెన్నంటి అండగా ఉన్నానన్నారు. ఎన్నికల్లో గెలిస్తే ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తానని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నేతలు హరీష్, తిండేరు హనుమంతరావు, ఎల్లాచారి తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో ప్రభాకర్, రవీంద్రసాగర్

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



ర్యాలీలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, కార్పొరేటర్లు

మేడిపల్లి: మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో సీఎం కేసీఆర్ సారథ్యంలో మంత్రి మల్లారెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతోందని, ఓటర్లు ఆశీర్వదించి మూడోసారి ముచ్చటగా బీఆర్ఎస్‌కు అధికారం అందించాలని డాక్టర్ ప్రీతిరెడ్డి, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 16వ డివిజన్ కార్పొరేటర్ బండి రమ్య సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు.

బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి, ప్రజాసంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరతాయని 13వ వార్డు కార్పొరేటర్ తూంకుంట్ల ప్రసన్న లక్ష్మి శ్రీధర్‌రెడ్డి కాలనీ ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.

అందరి కష్టాలు తీర్చే సమయం వచ్చింది

- గెలిపించండి.. కడుపులో పెట్టి చూసుకుంటా
- ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్: జీహెచ్ఎంసీ, కాంట్రాక్టు కార్మికులు కష్టాలు తెలుసు, వారిని కడుపులో పెట్టి చూసుకుంటానని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ మేరకు బుధవారం ఉప్ప ల్ సర్కిల్ కార్మికులతో ప్రత్యేక సమవేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్‌లో పని చేస్తున్న ప్రతి కార్మికుడు వ్యక్తిగతంగా తెలుసునన్నారు. వీరి కష్టాలను స్వయంగా తన కళ్లతో చూశానని, అందరి కష్టాలు తీర్చే సమయం వచ్చిందన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కార్మికులందరికీ అండగా ఉంటానని, కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తామని హామీ ఇచ్చారు.



ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి



హెచ్‌బీ కాలనీలో ప్రచారం చేస్తున్న మందముల పరమేశ్వర్‌రెడ్డి

గెలిపించండి.. అన్ని విధాలా అభివృద్ధి చేస్తా..

కుషాయిగూడ: ఉప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అందుకు భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రచారం చేస్తూ ఓటు అడిగారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ఓటు వేస్తే వృథా అవుతుందని, హస్తం గురుకు ఓటు వేయాలన్నారు. పెద్ద ఎత్తున మహిళలు, యువత వచ్చి పరమేశ్వర్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

కాప్రాలో గడప గడపకు కాంగ్రెస్

కాప్రా: కాప్రా డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్‌లో బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సాయిబాబానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

కాంగ్రెస్ విజయం ఖాయం

– కార్పొరేటర్ మందముల రజితారెడ్డి

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్, ఇందిరానగర్, నేతాజీనగర్, ఆనంద్‌నగర్ తదితర బస్తీలు, కాలనీల్లో బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి సతీమణి కార్పొరేటర్ మందముల రజితారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు నేతలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నాని, ఈసారి కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి గెలిపిస్తామని వాగ్ధానాలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటేనని ప్రజలు గమనించాలని, ఈ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆమె అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి తవిడబోయిన గిరిబాబు, సుర్వి మురళీగౌడ్, మోహన్, వినోద్‌గౌడ్, సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి టీడీపీ నేతలు చేరిక

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ బుధవారం రామంతాపూర్ టీడీపీ నేతలు బండారి భిక్షపతి, బుర్ర నరసింహ, సతీష్ చంద్రం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారు స్థానిక గాంధీనగర్‌లో సీనియర్ కాంగ్రెస్ నేతలు మహ్మద్ రఫీక్, లింగం, స్వామితో కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.

హబ్సిగూడ డివిజన్‌లో గుప్తా గార్డెన్‌లో..

కాంగ్రెస్ నేత వనం గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్‌లోని గణేష్‌నగర్ గుప్తా గార్డెన్‌లో కాంగ్రెస్‌నే గెలిపిచాలంటూ ప్రచారం నిర్వహించారు.



ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ రజితారెడ్డి



కాంగ్రెస్ పార్టీలో టీడీపీ నేతలు

అందరినీ కలుస్తూ.. మద్దతు కోరుతూ..

- ప్రచారంలో జోరుగా సాగుతున్న బండారి లక్ష్మారెడ్డి
- పలు కుల సంఘాల మద్దతు

ఉప్పల్: చిలుకానగర డివిజన్‌కు చెందిన పలువురు యువకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. పార్టీలో చేరిన వారిలో కటకం సంజయ్, ఎండీ చాంద్, రుకుముద్దీన్ తదితరులు పార్టీలో చేరారు. హబ్సిగూడ డివిజన్‌కు చెందిన శంకరయ్యగౌడ్, నాగుల శ్రీనివాస్, రమేష్, సలీం, రాము, సంతోష్, మల్లారెడ్డి తదితరులకు రాగిడి లక్ష్మారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని గెలిపిస్తామని వారంతా హామీ ఇచ్చారు.



ఉప్పల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు

నాయీ బ్రాహ్మణుల మద్దతు

చిలుకానగర్ డివిజన్‌లో నాయీ బ్రాహ్మణుల సంఘం సమావేశాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ తమ పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీకి ఉంటుందని, కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నెర్థం భాస్కర్‌గౌడ్, మేకల భాస్కర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, కోకుండ జగన్, సత్యరాజ్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

ఉప్పల్ ముదిరాజ్‌ల సంపూర్ణ మద్దతు

ఉప్పల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమానికి ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. స్థానికంగా ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలు పెద్దమ్మ గుడి స్థలం, ముదిరాజ్ భవనానికి ఉప్పల్ భగాయత్‌లో స్థలం కేటాయించాలని వారు కోరారు. వీటికి సమాధానంగా గెలిచిన వెంటనే ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, సంఘం అధ్యక్షుడు మహంకాళి నరసింహ, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య తదితరులు హాజరయ్యారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నేతలు

చర్లపల్లిలో కార్పొరేటర్ ఇంటింటి ప్రచారం

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్ పరిధిలోని భరత్‌నగర్ కాలనీల్లో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

బీఆర్ఎస్‌లో ఐఎన్‌టీయూసీ నేతల చేరిక

రామంతాపూర్: ఓల్డ్ రామంతాపూర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, ఐఎన్‌టీయూసీ యూత్ ప్రెసిడెంట్ ముత్యాల ప్రశాంత్ ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మీ ఓటు సమాచారం తెలుసుకోండి

మల్లాపూర్: నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఓటర్లకు ఇక్కడ మీ ఓటు తెలుసుకోండి అని బోర్డును ఏర్పాటు చేసి ఓటర్ జాబితాలో సీరియల్ నంబర్, ఏ బూత్‌లో మీ ఓటు ఉందో తెలియజేశారు. బండారి లక్ష్మారెడ్డికి ఓటు వేయాలని ఓటర్లను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ కోరారు.



చర్లపల్లిలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



ఓటర్ జాబితాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్